నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com

12వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు



నవతెలంగాణ-బోధన్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 12వ రోజు కొనసాగాయి. ఈ దీక్షలలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కండ్లకు నల్ల రిబ్బన్ కట్టుకుని, మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. మోర్తాడ్ మండలానికి చెందిన పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ రాము సబ్బు బిళ్లపై సీఎం కేసీఆర్ బొమ్మ గీసి తన నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెలో జేఏసీ నాయకులు విజయ్, బాబు, రాజు, యూసుఫ్, రేఖ, కవిత, చిత్ర, సుజాత, రాము, సంతోష్, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వజ్రఖండిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించిన ట్రాన్స్‌కో సిబ్బంది



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని వజ్రఖండి గ్రామంలోని ప్రధాన రోడ్డుకు ఏర్పడిన విద్యుత్ వైర్లు, స్థంభాల ఎత్తు పెంచడం వలన హెవీ హెహికిల్స్‌కు ప్రమాదాలు సంభవించకుండా బుధవారం ఏఈ నరేందర్ ఆదేశాల మేరకు సిబ్బంది మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. చాలా రోజులులగా నెలకొన్న సమస్యను గ్రామ సర్పంచ్ సంజీవ్ పటేల్ ప్రత్యేక చొరవ తీసుకుని సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేసి పని చేయించారు. పనిలో గ్రామస్తులు సహకరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ లైన్‌మెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

15న వైద్య కళాశాల ప్రారంభం

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 15న వర్చువల్ విధానం ద్వారా ప్రారంభిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు విజయవంతం చేయవలసినదిగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని స్టేట్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎల్లారెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు జాజాల సురేందర్, హనుమంత్ షిండే, ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ముజిబుద్దీన్, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్‌లతో కలిసి అంతర్గత సమావేశం నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వేముల మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సాయం అందించడంతో పాటు పేద విద్యార్థులు వైద్య విద్య నభ్యసించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. అందులో భాగంగా కామారెడ్డితో పాటు రాష్ట్రంలోని మరో 8 జిల్లాలలో వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీష్‌రావు సమక్షంలో వర్చువల్ పద్ధతిన ప్రారంభించనున్నారని అన్నారు. వచ్చే ఏడాది మరో 9 జిల్లాలలో వైద్య కళాశాలను ఏర్పాటు కానున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఏర్పాటుతో పాటు 330 పడకల స్థాయి వైద్య కళాశాల ప్రారంభించుకుంటున్నందున ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని వీక్షించడంతో పాటు, ఆ తరువాత ఏర్పాటు చేసే పెద్ద ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు. సుమారు 15 నుండి 20 వేల మంది ప్రజలు ర్యాలీలో భాగస్వాములు అయి రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపాలని మంత్రి పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయం తీసుకొని ప్రతి జిల్లాలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం ద్వారా డాక్టర్ల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించ వచ్చని అన్నారు. నూతన వైద్య కళాశాలలో 85 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు కాగా 15 శాతం ఇతర రాష్ట్ర విద్యార్థులకు ఉంటుందని అన్నారు. నీట్‌లో లక్షకుపైగా ర్యాంక్ వచ్చిన వైద్య కళాశాలలో సీటు ఖచ్చితంగా వస్తుందని అన్నారు. తెలంగాణా ఏర్పడక ముందు రాష్ట్రంలో ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలుండగా నేడు 28కి పెరిగాయని అంటే 5 రేట్లు అధికమయ్యాయని, డాక్టర్ల సీట్ల సంఖ్య కూడా 2850నుంచి 8515కు పెరిగాయని అన్నారు. ఎక్కడైనా ప్రైవేట్ యాజమాన్యంలో వైద్య కళాశాలలు పెరుగుతాయని కానీ మన రాశ్రేంలో ప్రభుత్వ వైద్య కళాశాలలు పెరిగాయని అన్నారు. ఇక ప్రతి సంవత్సరం 8,515 మంది డాక్టర్లు ఒక్క మన రాష్ట్రం నుండే ఉత్పత్తి అవుతారని అన్నారు. దేశ జనాభాలో రాష్ట్ర జనాభా 3శాతం కాగా, రాబోయే రోజుల్లో మన రాష్ట్రం నుండి దేశానికి 40 శాతం మంది డాక్టర్లను అందించనున్నామని అన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

ఓటరు జాబితా రూపకల్పనలో
రాజకీయ పార్టీల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-తాడ్వాయి

పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సెకండ్ సమ్మరి రివిజన్‌లో భాగంగా ఈ నెల 19 వరకు చేపట్టనున్న నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులపై అభ్యంతరాలు ఆక్షేపణలు ఉంటే తెలపాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది, పవిత్రమైనదని, దృఢమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు ఆయుధం లాంటిదని, ఓటరుగా నమోదయిన ప్రతి ఒక్కరూ తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కలిగించాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏండ్లు నిండే వారు రాబోయే ఎన్నికలలో ఓటరు హక్కు వినియోగించుకునే సువర్ణావకాశం ఉన్నదని యువతలో అవగాహన కలిగిస్తూ ఓటరుగా నమోదయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో ఓటరుగా నమోదు కానీ యువత, ఇంకా మిగిలి ఉన్నారని, స్వీప్ ద్వారా కళాశాలలలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి ఓటరుగా నమోదు చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు కూడా ఫారం-6 ద్వారా గాని, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా గాని ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహిస్తూ ఓటర్ల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. ఈ.వి.ఎం.ల ఓటు వేసే విధానంపై డెమో ఇస్తూ ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కాసిం అలీ, మదన్‌లాల్ జాదవ్, జూకంటి ప్రభాకర్ రెడ్డి, అనిల్ కుమార్, నరేందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమం..

స్వచ్ఛ భారత్ మిషన్- గ్రామీణ 2.0 కార్యక్రమంలో భాగంగా ఈనెల 15 నుంచి అక్టోబర్ 2వరకు స్వచ్ఛత-హి-సేవ కార్యక్రా మాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళు లర్పించుటకు స్వచ్ఛభారత్ దివస్ నిర్వహించ నున్నామని అన్నారు. సఫాయి మిత్రుల సంక్షేమ మే పరమావధిగా చెత్తలేని భారతదేశం నిర్మించాలన్న లక్ష్యంతో పక్షం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని జిల్లా అంతటా చేపట్టనున్నా మన్నారు. ప్రధానంగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్‌లు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మురుగు కాలువలు శుభ్రపరచడం, శానిటేషన్ పనుల మరమ్మత్తులు చేపట్టడం, జన సమూహం గల ప్రాంతాలు, వారసత్వ చారిత్రక ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, స్వచ్ఛత రన్, ప్రతిజ్ఞ, శ్రమదానం, మొక్కల పెంపకం వంటివి చేపట్టాలని అధికారులకు సూచించారు.



మాట్లాడుతున్న కలెక్టర్

అధికారుల పనితీరుపై అసంతృప్తి

- వాడీవేడిగా ఎడపల్లి మండల సభ

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కే శ్రీనివాస్ అధ్యక్షతన మండల సభ సమావేశం నిర్వహించారు. సభకు సర్పంచులు, అధికారులు, ఎంపీటీసీలు హాజరయ్యారు. సతుల వెంట పతులు సమావేశానికి రావొద్దని ఆదేశాలున్నాయని ఎంపీపీ కే శ్రీనివాస్ తో పాటు ఎంపీటీసీ రాంరెడ్డి సభలో తెలిపారు. ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ సమావేశ మందిరంలోకి వచ్చి కూర్చున్నారు. సతి సభకు హాజరు కాగా పతులు ఎందుకు సభకు హాజరయ్యారని వారు ఆకుల శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలో సుమారు లక్షల రూపాయలతో భవనాలు నిర్మించినప్పటికీ ఇంతవరకు ఎందుకు ప్రారంభించడం లేదని ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ఎంపీపీ కే శ్రీనివాసులు, ఎంపీటీసీ రాంరెడ్డిని, అలాగే ఎంపీడీవో గోపాలకృష్ణను ప్రశ్నించారు. దీనికి ఎంపీపీతో పాటు ఎంపీటీసీ రాంరెడ్డి స్పందించి అధికార పార్టీ ఉప సర్పంచ్‌గా ఉండి మీరేం చేస్తున్నట్లు అని వారు సవాల్ విసిరారు. రామిరెడ్డి ఎంపీపీ కే శ్రీనివాస్‌లు ఎడపల్లి ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్‌తో వాగ్వివాదానికి దిగారు. నీవెంత అంటే నువ్వేంత అనే రీతిలో తిట్టుకున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులే నిండు సభలో అధికారుల ముందు మహిళా ప్రజాప్రతినిధుల ముందు పాత్రికేయుల ముందు అలా తిట్టుకోవడంతో పలువురు ముక్కున వేలేసుకున్నారు. ఎడపల్లి మండలంలో కోట్లాది రూపాయలతో నిర్మించిన భవనాలు మూడేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రారంభం కాకపోవడం బాధాకర విషయమని ఆకుల శ్రీనివాస్ అనడంతో ఎంపీపీ కే శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం ఎడపల్లి మండల అధ్యక్షులు రామ్ రెడ్డిలు కలిసి 'నీవేంది అడిగేది నీకేం హక్కుంది' అని వారు ఆకుల శ్రీనివాస్‌పై సవాల్ విసిరారు. చివరికి ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి ఆమె భర్త ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ సమావేశ మందిరం నుంచి బయటకు వెళ్లిపోయారు. అయినప్పటికీ ఆకుల శ్రీనివాస్‌కు, ఎంపీపీ శ్రీనివాస్ ఎంపీటీసీల ఫోరం రామిరెడ్డిల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. చివరికి ఎంపీపీ కే శ్రీనివాస్ మండల సర్వసభ సమావేశాన్ని చివరి క్షణంలో బహిష్కరించారు. సమావేశంలో ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్, వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో గోపాలకృష్ణ, తహసీల్దార్ మోతిసింగ్, ఆయాశాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఆర్డీవో భుజంగరావు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని బాన్సువాడ ఆర్డీఓ భుజంగరావు తెలిపారు. నసూరుల్లాబాద్ గిరిజన గురుకుల పాఠశాలను బుధవారం తహసీల్దార్ రాజుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా గురుకుల పాఠశాల రిజిస్టర్, హాజరు రిజిస్టర్‌ను విద్యార్థుల హాజరుశాతాన్ని తదితర రికార్డులను, వంట సామాగ్రి, బియ్యం కూరగాయలను పరిశీలించారు. పాఠశాలలో సమస్యలపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. కరెంటు పోతే చిమ్మని చీకట్లో ఉంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ భుజంగరావు మాట్లాడుతూ కరెంటు పోతే విద్యార్థులు చీకట్లో ఉంటున్నారని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. పాఠశాలలో పరిసరాలను పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, తాగునీరు, తదితర వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జ్వరం ఉన్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించడమే సరైన పద్ధతిలో విద్య నందించడమన్నారు. భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందజేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. గురుకుల పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, పలు ఉపాధ్యాయులు తదితరులున్నారు.



గురుకుల పాఠశాలను తనిఖీ చేస్తున్న ఆర్డీవో

మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వర్ని

మండల కేంద్రంలో కోటయ్య క్యాంప్‌లో సంస్కార్ ఆశ్రమ పాఠశాలల్లో మహాత్మా జ్యోతి రావు పూలే మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ డిగ్రీ కళాశాలలో పలు కోర్స్ చేసే ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గణేష్ మండలి నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

- పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతి పండగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అందుకు పోలీసులకు కూడా సహకరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి వస్తున్నందున గణేష్ మండలి నిర్వాహకులు తప్పకుండా కొన్ని నిబంధనలు, నియమాలు పాటించాలని సూచించారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రానికి చెందిన లింగవోళ్ళ సంజీవులు (48) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామానికి చెందిన సంజీవులు ఈ నెల 11న రాత్రి ఇంటి నుంచి బావి వద్దకు వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. తిరిగి రాత్రి ఇంటికి రాలేదు. మంగళవారం ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బావివద్ద ఉన్న చెప్పులను గమనించి బావిలో గజ ఈతగాళ్లతో వెతకగా శవమై తేలాడు. ఈ విషయమై భార్య హంసవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

విలేకరిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

మండలానికి చెందిన ప్రజాజ్యోతి విలేఖరి దుబ్బాక ఆశన్న రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి గాయపడ్డారు. కామారెడ్డిలోని సిటీ న్యూరో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజల సురెందర్ పరామర్శించారు. ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణానికి చెందిన మంగలి సాయిలు కొన్ని రోజుల కింద తన స్మార్ట్ ఫోన్ పోయిందని పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి పోలీసులు దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాధితుడైన మంగలి సాయిలుకు బుధవారం టౌన్ ఎస్ఐ పీటర్ రికవరీ చేసిన స్మార్ట్‌ఫోన్‌ను అప్పగించారు.

ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలోని దక్షిణ కాశి శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ అభివృద్ధికి సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామానికి చెందిన లింగారెడ్డి గారి జ్ఞాపకార్థం భార్య భాగ్యలత 51,116 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజేశ్వర శర్మ, విరాళం అందించిన కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ ప్రారంభం

- వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించిన జిల్లా అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని దృశ్య శ్రవణ మాధ్యమంలో గుజరాత్ రాజభవన్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో అడిషనల్ కలెక్టర్ చిత్రామిశ్రా ఆధ్వర్యంలో ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయుష్ ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తూ, ఆయుష్ హెల్త్ వెల్నెస్ సెంటర్స్‌లలో అందించే ఆయుష్ ఆరోగ్య సేవల ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ, ముఖ్యంగా ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ, హెూమియోపతి, నేచురోపతి వైద్య విధానాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణతో పాటు శారీరక, మానసిక ఎదుగుదల, సాధారణ ఆరోగ్య సంరక్షణను అందిస్తూ దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో ఈ సేవలను విస్తరిస్తూ చిట్టచివరి లబ్దిదారునికి కూడా ఆయుష్ ఆరోగ్య సేవలు అందించాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్స్‌లలో అందించే సేవలు ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఐడి క్రియేషన్, సంక్రమితా, అసంక్రమిత వ్యాధుల చికిత్స, మాతా శిశుఆరోగ్య సేవలను, సరైన పోషకాహారంపై అవగాహన, మానసిక వ్యాధిగ్రస్తులకు వయోవృద్ధులకు చికిత్స, పాలిటివ్ కేర్, జీవనశైలిపై విద్యార్థులు, కిషోర్ బాలికలు, యువతకు అవగాహన, కౌన్సెలింగ్‌తోపాటు గ్రామస్థాయిలో ఆరోగ్య సభలను నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయుష్ ఆరోగ్య కరదీపికలను అడిషనల్ కలెక్టర్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుదర్శనం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ, ఆయుష్ ఆరోగ్య సేవలను విస్తరించడంతోపాటు విస్తృతంగా రక్తదాన శిబిరాలను నిర్వహించాలని అదేవిధంగా అవయవ దానంపై ప్రజల్లో అవగాహన కలిగిస్తూ అవయవదానాన్ని చేసేలాగా వారిని కౌన్సెలింగ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా అవయవ దానంపై ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ శాఖల అధికారులచే, వైద్య సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందిస్తున్నందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ నుండి ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ బుస్స ఆంజనేయులుకి అడిషనల్ కలెక్టర్, డీఎంహెచ్ఓ చేతుల మీదుగా ప్రశంసపత్రం, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయుష్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రమణ మోహన్, జిల్లా సంక్షేమ అధికారిని రసూల్, పిఓడిటిటి డాక్టర్ నాగరాజు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ నిజామాబాద్ డాక్టర్ సరిత మేడం, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవితేజ, పల్లెటివ్ కేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య కుమార్, ఏవో గంగాధర్, డిపిఓ విశాల రాణి, డిహెచ్ఇ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, జిల్లా టిబి కోఆర్డినేటర్ రవి గౌడ్, డిపిఎం సుధాకర్, సూపర్వైజర్ మధుకర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సేవా సంస్థల ప్రతినిధులకు సన్మానం

ఉద్యమాల సూరీడు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీసీ టైగర్, ఉద్యమాల సూరీడు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలను కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐదు దశాబ్దాల నుంచి బీసీ, ఎస్‌సీ, ఎస్‌టీ, మైనార్టీల విద్యా ఉద్యోగ సామాజిక రంగాల్లో అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న కృష్ణయ్యను బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా అభివర్ణిస్తూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శంకర్, యూత్ జిల్లా అధ్యక్షులు రాజీవ్ కుమార్, జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ అఖిల్ రావు, మహిళా ప్రధాన కార్యదర్శి మంజుల, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అనీఫ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అరవింద్, తాడ్వాయి మండల అధ్యక్షులు పాగాల సాయిబాబా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్, నాయకులు జగదీష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్ వెంకట్రాములు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు ప్రిన్సిపాల్ పి.వెంకట్రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో టీజీటీ గణిత శాస్త్రం, టీజీటీ సామాన్య శాస్త్రం పోస్టులు ఖాళీ ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 21లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను పాఠశాలలో అందజేయాలని సూచించారు. పొరుగు సేవల పద్ధతిలో నియామకం చేపడతామని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్ విజయానికి ఐక్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్ నేత యేలమంచిలి శ్రీనివాస్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీ అభ్యర్థి ఎవరైనా బేధాభిప్రాయాలు వదిలి హస్తం గుర్తు గెలవడానికి పనిచేయాలని రాష్ట్ర ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు యేలమంచిలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణంలో బాన్సువాడ నియోజకవర్గం ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యేలమంచిలి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పనిచేయాలన్నారు. పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇచ్చినా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. భేదాభిప్రాయాలు వదిలేసి పార్టీ అభివృద్ధికి పార్టీ క్రమశిక్షణకు లోబడి ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాదయాత్ర దోహదం చేస్తుందని, ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో విఫలమైన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, ప్రభుత్వంలో పేదలకు ఒరిగిందేమి లేదన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ మట్టి కరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్‌సింగ్, కమలాకర్‌రెడ్డి, నందు పటేల్, చందు శ్రీనివాస్‌గౌడ్, బాస్వరజ్, డాక్టర్ కూనిపూర్ రాజారెడ్డి, నస్రుల్లాబాద్ సర్పంచ్ అరిగే సాయిలు, సాయగౌడ్, శివప్రసాద్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ తరలి వెళ్లిన మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-కంఠేశ్వర్



తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా నుండి హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన పథకం కార్మికులు బుధవారం తరలివెళ్లారు. వారి వాహనాలకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్ జెండా ఊపి ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన 3000 రూపాయల వేతనం కోసం, పెండింగ్‌లో ఉన్న కోట్ల రూపాయల బిల్లుల సాధనకోసం హైదరాబాద్ తరలి వెళ్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, నాయకులు సురేందర్ రెడ్డి, లక్ష్మి, శిరీష, సాయన్న, కనకయ్య, సుజాత, నిరంజన పాల్గొన్నారు.

క్రీడోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-బాల్కొండ



మండలపరిధిలోని కిసాన్‌నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఈనెల 14వ తేదీ నుండి జరగనున్న ఉమ్మడి మండల అంతర పాఠశాలల క్రీడోత్సవాల ఏర్పాట్లను బుధవారం ఎంఈఓ బట్టు రాజేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను టోర్నమెంట్ కన్వీనర్ సాయన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజ్ కుమార్ కు అడిగి తెలుసుకున్నారు. టోర్నమెంట్ కు వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

జీరో సర్వీస్ బదిలీలో అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సాధారణ బదిలీల్లో నూతనంగా రెగ్యులరైన వారికి జీరో సర్వీస్ బదిలీలలో అవకాశం కల్పించాలని కోరుతూ ప్రిన్సిపాల్ చంద్రవిఠల్‌కు బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి. అర్చన, కే. మురళి, ప్రవీణ్, తిరుపతి, సుజాత, స్రవంతి సదానంద్, వెంకటరవి తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు ఇవ్వకుంటే సమ్మె తప్పదు : బీఎల్‌టీయూ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ కార్మికులకు ఈనెల 20 వరకు బకాయి వేతనాలు ఇవ్వకపోతే సమ్మె తప్పదు అనిబహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంలో మున్సిపల్ అధికారులు తీవ్రమైన వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 8 నెలల పీఆర్సీ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. బకాయిలను చెల్లించకపోతే సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బహుజన మహిళా సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ టియు జిల్లా అధ్యక్షులు కె.మధు, ఆర్మూర్ అధ్యక్షులు బ్యాగరి అశోక్, కార్యదర్శి రాజేశ్వర్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రహరీ గోడ పనులు నాణ్యతతో చేయాలి

ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రహరి గోడనిర్మాణానికి ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక కృషితో 20 లక్షలు మంజూరు చేశారని ఏలాంటి లోటు పాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ అన్నారు.బుదవారం ఆర్టీసీ బస్టాండ్ చుట్టూరా ప్రహరి గోడ నిర్మాణా పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్టాండ్ నిర్మించి నప్పటి నుండి నేటి వరకు ఎన్నో ప్రభుత్వాలు మారినా ఈ బస్టాండ్‌ను పట్టించుకోలేదన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఇతర పనులకు సైతం ఎమ్మెల్యే నిధులను మంజూరు చేశారని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎస్సీ సెల్ కన్వీనర్ పాశం కుమార్, ఎంపీటీసీ చింతల దాస్, రాజు నాయక్, కాంట్రాక్టర్ గడ్కోల్ శ్రీనివాస్, ఏడి సూర్య, ఏఈ శ్రీకాంత్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, కంట్రోలర్ దాస్, బీఆర్ఎస్ సినియర్ నాయకులు అరటి రఘు, నాయకులు పాల్గొన్నారు.

విత్తన విక్రయ బిల్లులు ఇప్పించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తాము కొనుగోలు చేసిన విత్తన విక్రయ బిల్లులు ఇప్పించాలని కోరుతూ మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు భీంగల్ ఏడిఏ మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు బుధవారం గ్రామానికి విచ్చేసిన ఏడీఏను రైతు వేదిక భవనంలో కలిసి రైతులు వినతి పత్రం అందించారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు ఏర్గట్ల మండలం తొర్తి గ్రామానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి ఇంటి వద్ద నుండి విగోర్ కంపెనీకి చెందిన 11 అనే రకం సోయా విత్తనాలు కొనుగోలు చేసినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఒక బస్తా సోయా విత్తనాలను రూ.3వేల 8వందలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. విత్తన కొనుగోలుకు సంబంధించిన బిల్లును ఇవ్వాలని మొదటి నుండి అడుగుతున్న ఇవ్వడం లేదని రైతులు ఏడిఏ దృష్టికి తీసుకువెళ్లారు. తాము కొనుగోలు చేసిన సోయా విత్తన విక్రయ బిల్లును సదరు గంగాధర్ నుండి ఇప్పించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు గడ్డం రమేష్, ఎనెడ్ల ప్రసాద్, బద్దం తిరుపతి రెడ్డి, కొమ్ముల దేవేందర్ రెడ్డి, బద్దం గణేష్, జగడం లింబాద్రి, ఆవారి పవన్ కళ్యాణ్, బోనగిరి భాస్కర్, అవారి శ్రీనివాస్, పలువురు రైతులు పాల్గొన్నారు.

పాల్ద పిఎసిఎస్‌లో రుణాలు పంపిణీ



రుణాలకు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

మండలంలోని పాల్ద పిఎసిఎస్ చైర్మన్ జితేందర్ ఆధ్వర్యంలో పాల్ద, తిర్మన్ పల్లి, కొండూరు రైతులకు ఖరీఫ్ సీజన్ సందర్భంగా వ్యవసాయ రుణాలు ఎకరానా 45 వేల రూపాయల చొప్పున అందజేశారు. శ్రద్ధానంద్ గంజిలో జిల్లా వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు ఎదుట రుణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్ద పిఎస్ చైర్మన్ జితేందర్, వైస్ చైర్మన్ కౌల శ్రీనివాస్, సిబ్బంది రాజేష్, రాంబాబు, బ్యాంక్ మేనేజర్ రశ్మిత పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె

- భీంగల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి:అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భీంగల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని హసకొత్తూర్ చౌరస్తా వద్ద కొనసాగిస్తున్న అంగన్వాడీల సమ్మె బుధవారంతో మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భీంగల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున మాట్లాడుతూ... ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, గ్రాట్యూటీ అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని, 60 సంవత్సరాల తర్వాత అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోడితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం 5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత నిబంధనల ప్రకారం ఎస్ఎస్సీ అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం, సీనియారిటీని బట్టి వేతనంలో వ్యత్యాసం ఉండాలన్నారు. బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులు చేయించొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శిబిరాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె కారణంగా అంగన్వాడి కేంద్రాలను పంచాయతీ , రెవెన్యూ, ఐకెపి అధికారులు పరుగులు పెట్టి అంగన్వాడి కేంద్రాలు సందర్శించి ఏ విధంగా నడిపించాలో ఆలోచన చేస్తున్నారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు 26వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న కాలంలో పైఅధికారుల నుంచి సమ్మె విరమించాలని బెదిరింపులు వచ్చిన ఎవరు భయపడకూడదని అంగన్వాడీలకు ధైర్యాన్ని ఇచ్చారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో సమ్మె శిబిరాన్ని సందర్శించి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. 2018 అక్టోబర్లో కేంద్రం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు 1500 హెల్పరులకు 750 మినీ వర్కర్లకు 1250 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఏరియాస్ తో సహా చెల్లించాలని ఆయన అన్నారు. అంగన్వాడి సెంటర్లకు పక్కాభవనాలు నిర్మించి, మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే మహిళల కోపానికి కెసిఆర్ ప్రభుత్వం బలికాక తప్పదని దాసు హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు భానుచందర్, గోపి, రాజన్న, గంగాధర్ పాల్గొన్నారు.

ఆర్మూర్ :సిఐటియు మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ విట్టం జీవన్, మీర్ మాజీద్ ఇతర కాంగ్రెస్ నాయకులు కలిసి తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్న అంగన్ వాడి ఉద్యోగులకు మద్దత్తు తెలిపారు.ఈ సందర్భంగా పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ మాట్లాడుతూ డిమాండ్లు సాధించే వరకు తోడుగా ఉంటాం అని అని అన్నారు, ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించి 26వేలు కనీస వేతనం ఇస్తే అన్ని సమస్యలు పరిష్కారం అయినట్లే అని అన్నారు.

ప్రస్తుతం అంగన్‌వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదు అని, ఆరోగ్య భద్రత లేదు అని, పదవి విరమణ వయస్సు లేదు అని,పదవి విరమణ చేస్తే పెన్షన్ వచ్చే విధానం కూడ లేదు అని అన్నారు. వారి పని వదిలేని రెవిన్యూ వారు చేసే ఎన్నికల డ్యూటీ గ్రామ పంచాయతి వారు చేసే మరుగుదొడ్ల నిర్మాణం సర్వే, వివిధ ప్రభుత్వ పథకాల సర్వేలకు ప్రభుత్వం వీరిని వాడుకుంటుందని అన్నారు. పనికి తగ్గ వేతనం మాత్రం ఇవ్వటం లేదు అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందుతున్నహెల్త్ కార్డులు, పదవి విరమణ వయస్సు, విరమణ తర్వాత పెన్షన్, ఉద్యోగ భద్రత, ప్రమోషన్లు, సమాన పనికి సమాన వేతనం వంటి వి వీరికి వర్తిస్తయి అని అన్నారు. మహిళా రిజర్వేషన్ అని మాట్లాడే కల్వకుంట్ల కవితకు ఈ అంగన్వాడీ మహిళల సమ్మె కనిపించడం లేదా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ తరపున స్పష్టమైన హామీ ఇచ్చే విధంగా చూస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు విట్టం జీవన్, మీర్ మాజీద్, బట్టు శంకర్, మందుల పోశెట్టి, హబీబ్, బాలకిషన్, ఉస్మాన్, మెహబూబ్, శ్రీకాంత్, పెద్ద పోశెట్టి, అబ్దుల్ వాసి పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలో ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఏ, గ్రామపంచాయతీ జూనియర్ సెక్రెటరీలను క్రమబద్దీకరణ చేసింది, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు,మమ్మల్ని కూడా పర్మినెంట్ చేయాలని అంగన్వాడి ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో మండల అధ్యక్షురాలు కోటగిరి లక్ష్మీనర్సు, ప్రధాన కార్యదర్శి భూస విజయ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

భీంగల్:అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన సమ్మెకు సిపిఎం మండల నాయకుడు గోవర్ధన్ సంఘీభావం ప్రకటించారు. అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెలో కూర్చున్న వాళ్ళ అంగన్వాడి హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు ప్రమీల, గంగ, లక్ష్మి, సంధ్య పాల్గొన్నారు.

ముప్కాల్:రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే హామీలు ఒక రకంగా, ఇచ్చే జీవోలు మరోరకంగా ఇస్తున్నారని అంగన్‌వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి బీజేపీ రాష్ట్ర నాయకులు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి మద్దతు తెలిపారు. ప్రమాద భీమ రూ.5 లక్షల రూపాయల ప్రకటించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. సమ్మెలో అంగన్ వాడి టీచర్లు వసంత, అమినా బేగం, వాణి, జ్యోతి, వరలక్ష్మీ, పద్మ భాగ్యలక్ష్మి, సరిత, మేఘన, తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్ : మద్దతుగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



జక్రాన్‌పల్లి : సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు



కమ్మర్‌పల్లిలో..



భీంగల్‌లో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



భీంగల్‌లో మద్దతు తెలుపుతున్న మల్లికార్జున్‌రెడ్డి

రెండు నెలలైనా ఖాతాలో జమ చేయలే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వం ప్రకటించిన పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లిస్తామని హామీ ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ వాళ్ళ ఖాతాలో జమ చేయలేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల క్రితం మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సమ్మె చేసిన సందర్భంగా విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కమిషనర్ కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ప్రకటించిందన్నారు. హామీ ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ వాళ్ళ ఖాతాలో జమ చేయలేదని అన్నారు. సమ్మె అనంతరం ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన సమస్య పరిష్కరించ కపోగా కొత్త మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఈనెల 20 లోపు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల బకాయి వేతనాలు బకాయి బిల్లులు, కొత్త మెనూ చార్జి 25 రూపాయలు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ,గుర్తింపు కార్డులు, యూనిఫారం ఇవ్వాలని లేని ఎడల సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయమ్మ, చక్రపాణి, ఉషారాణి, రూప, భూమయ్య, నాగలక్ష్మి, ఉమ, గంగాధర్, బాల్రాజు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

మంత్రికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసాన్ నగర్ గ్రామ మాదిగ సంఘానికి చెందిన 32 కుటుంబాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా ఉంటామని బుధవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాన కాపీలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, జడ్పిటిసి దాసరి లావణ్య వెంకటేష్ లకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మానేటి తులసి నాగభూషణం, ఎంపీటీసీ సభ్యులు అనుగుల రాం రాజ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంబరి శరత్,మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్,మాదిగ సంఘం అధ్యక్షుడు గడ్డం యాదగిరి,ఉపాధ్యక్షులు మల్లమర్రి రాములు, కోశాధికారి మల్లమర్రి లక్ష్మన్, సభ్యులు నాగేల్లి కొమురయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమతుల్య ఆహారం పై అవగాహన

నవతెలంగాణ డిచ్ పల్లి.

సమతుల్య ఆహారం పై బాలింతలకు, గర్భిణీలకు బుధవారం మండల కేంద్రంలోని ఘన్‌పూర్ గ్రామంలోని ఇస్లాంపురలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం సెప్టెంబర్ 1 నుండి 30 వరకు నిర్వహించే కార్యక్రమాలపై సూపర్వైజర్ బుజ్జి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ..సమతుల్య అహారం పై వివరించారు. గర్భిణీలకు సాముహిక శ్రీమంతలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నుస్రత్, భాగ్య, అమీనా, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని తిరుమల కాలనీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని పదవ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని అధ్యక్షులు మెండోరా శ్రీనివాస్ చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో పదవ తరగతి చదువుతున్న విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు పోటీలు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు పెన్ను, ప్యాడు వెంట తెచ్చుకోవాలని మరింత సమాచారంకోసం 9390154476 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

నవతెలంగాణ-మాక్లూర్



మండలంలోని డీకంపల్లి గ్రామంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు పశు వైద్యులు డా. కిరణ్ దేశ్ పాండే బుధవారం తెలిపారు. పశువుల యజమానులు తప్పకుండా తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సదుల సవిత బోజన్న, ఎంపిటిసి కలగడ్డ గంగామణి దేవన్న, గ్రామస్థులు, వైద్యురాలు ఉమమ సహేర్ వాస్, పశువైద్య సిబ్బంది విఎల్ఓ టి. వినీత, జేవిఓ గంగజమున, విఏ పాషా, ఆఫీస్ సబార్డినేట్స్ శ్రీనివాస్, సజ్జత్, గోపాల మిత్రులు బేగ్, దిలీప్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తొలగించాలి

- ఏఐపీఎస్‌యూ

నవతెలంగాణ-కంఠేశ్వర్



ధర్నా చేస్తున్న విద్యార్థిసంఘ నాయకులు

భీంగల్ కేజీబీవీ వెనుకగల డంపుయార్డును తొలగించాలని అఖిలభారత ప్రగతిశీల విద్యార్థి సంఘం (ఏఐపిఎస్‌యూ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల మాట్లాడుతూ.. భీంగల్ కేజీబీవీ విద్యార్థులు కలుషిత ఆహారం తినడంవల్ల ఫుడ్ పాయిజన్ అయిందని చెప్పారన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వెనుక భాగంలో భీంగల్‌లోని చెత్తను వేసే డంపింగ్ యార్డులో మంట పెట్టినప్పుడు వచ్చే ప్లాస్టిక్ స్మెల్ వల్ల దట్టమైన పొగ వల్ల విద్యార్థులకు శ్వాస తీర్చుకోవడానికి కూడా ఇబ్బందిగా ఉంటోందన్నారు. కేజీబీవీ గేటు బయట నుంచి రెండు కిలోమీటర్ల వరకు వీధిలైట్లు లేవన్నారు. విద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్ చొరవ తీసుకొని డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తొలగించాలని అన్నారు. పౌష్టికమై ఆహారాన్ని విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కుక్కలు డంపింగ్ యార్డునుండి చెత్తను ,జంతు కళేబరాలను పట్టుకొచ్చి హాస్టల్లో పారేయడంవల్ల దుర్గంధం వెదజల్లుతోందన్నారు. కార్యక్రమంలో ఏఐపిఎస్యు నాయకులు అపూర్వ, శ్రీవల్లి, మేఘన, తనుశ్రీ, ప్రవళిక, హర్షిత పాల్గొన్నారు.

కేజీబీవీ తనిఖీ

నవతెలంగాణ - ముప్కాల్

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను బుధవారం ఎంపీడీవో దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యా యుల పనితీరును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీలు విజయ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మైనారిటీలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మైనారిటీలను టీఆర్ఎస్ ప్రభుత్వం మోసంచేశారని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీలను మోసం చేసేందుకు రకరకాల కుట్రలు చేస్తుందని అన్నారు. జిల్లా కేంద్రంలో గల యన్ ఆర్ భవన్లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1964లో సారంగాపూర్ శివారులో పశుగణ అభివృద్ధి సంస్థ డిఎల్డిఏకు 32 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. కృత్రిమ గర్భధారణ దూడల పెంపకంద్వారా పశుగణ అభివృద్ధికి లక్ష యాభై వేల ఆవులు, మూడు లక్షల గేదెలు, లక్ష నాలుగు వేల మేకలు, 9 లక్షల గొర్రెలు ఈ సంస్థ పరిధిలో అభివృద్ధి అయినయి. రైతుల అభివృద్ధి ఉపయోగపడుతున్న ఈ సంస్థను నిర్వీర్యం చేయడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం భూములను మైనార్టీలకు కేటాయించడంలో అర్థం ఏమిటని పాపయ్య ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గోకుల్ గావ్ స్కీం కింద కోటిన్నర నిధులు కేటాయించిందన్నారు. డిఎల్‌డీఏ భూముల చుట్టూ ప్రహరీ గోడ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రైతులు వాటి రక్షణకై హైకోర్టులో సైతం కేసులు వేశారు అని అన్నారు. డిఎల్డిఏ సంస్థ ఆస్తులను భూములను కాపాడాలని, పశు గణాభివృద్ధికి తగిన నిధులు కేటాయించి, వెటర్నరీ కాలేజీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య నాయకులు జెల్ల మురళి, శివకుమార్, ఎం.సాయిబాబా, జేపీ, గంగాధర్, రాజు పాల్గొన్నారు.

బిచ్కుంద డిగ్రీ కళాశాలకు పీజీ కోర్సులు మంజూరు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)కు ఉన్నత విద్యాశాఖ పీజీ కోర్సులు మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ చంద్రముఖి తెలిపారు. ఎంఏ (తెలుగు) (ఇంగ్లీష్) ఎం.కామ్ కోర్సులు మంజూరు అయ్యాయని, ప్రతి కోర్సులో 60 సీట్లు ఉంటాయని జుక్కల్ నియోజకవర్గంలో మొట్టమొదటి పీజీ కళాశాల మంజూరు కావడంతో నియోజకవర్గ విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్ళవలసి అవసరం లేకుండా స్థానిక ఎమ్మెల్యే హనుమంత్‌షిండే కృషితో మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండేకు ధన్యవాదాలు తెలిపారు. పీజీ కోర్సులు మంజూరు చేయడం పట్ల కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, హర్షం వ్యక్తం చేశారు. వారి వెంట ఎంపీపీ అశోక్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరి బాలాజీ, బసవరాజ్ పటేల్ సంజు పటేల్, మల్లికార్జున పటేల్ అధ్యాపకులున్నారు.

ఆయుష్మాన్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- మద్నూర్ సిహెచ్‌సి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్ జాదవ్

నవతెలంగాణ-మద్నూర్

కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల కోసం బుధవారం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మద్నూర్ సిహెచ్‌సి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్ జాదవ్ తెలిపారు. మద్నూర్ మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొని రాష్ట్రపతి లాంచ్ చేసిన ఆయుష్మాన్ భవ్ పథకం తిలకించారు. ఈ సందర్భంగా జాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ పథకం ప్రజలకు గొప్ప వరం లాంటిదని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం పరచుకోవాలని తెలిపారు. ఆరోగ్యశ్రీ సిబ్బంది శివాజీ మాట్లాడుతూ.. ఆయుష్మాన్ పథకం అమలు కోసం ప్రజలు తమ ఆధార్ కార్డు రేషన్ కార్డు ద్వారా ఆసుపత్రికి వస్తే ఈ పథకం అమలు కోసం ఆన్లైన్లో అమలు పరుస్తామని తెలిపారు. ఆయుష్మాన్ పథకం ప్రజల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మె విచ్ఛిన్నం చేస్తే చూస్తూ ఊరుకోం

- సమస్యలు పరిష్కరించాలి
- అంగన్‌వాడీ టీచర్ల హెచ్చరిక
- 3వ రోజుకు నిరవధిక సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం

తమ సమ్మె విచ్ఛిన్నం చేస్తే చూస్తూ ఊరుకోబోమని అంగన్‌వాడీ టీచర్లు స్పష్టం చేశారు. 3వ రోజు అంగన్‌వాడీ టీచర్ల నిరవధిక సమ్మె కొనసాగింది.



కంఠేశ్వర్ : ధర్నా చౌక్ వద్ద రాస్తారోకోలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు



పిట్లం : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగారాం

కంఠేశ్వర్ : ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల డిమాండ్లపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వం సమ్మె విచ్ఛిన్నం చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తోందని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. అంగన్‌వాడి తాళాలు పగులగొట్టిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నిరసనగా ధర్నాచౌక్ వద్ద బుధవారం రాస్తారోకో నిర్వహించారు. అంగన్వాడీ నిరవధిక సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వ కుట్రలకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మధ్యాహ్న భోజనం కార్మికులు, ఆశావర్కర్లు, ఐకేపీ వీఓఏలు బలికావొద్దని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, రాజ సులోచన, వాణి, జరీనా, సరిత, సునీత, శివ, రాజమ్మ సుజాత, రాధికా, స్వప్న, విజయ, రేణుక, సందీప, గోదావరి, సందీప, స్రవంతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : అంగన్‌వాడి టీచర్ల సమ్మెను విచ్ఛిన్నం చేస్తే చూస్తూ ఊరుకోమని, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడి టీచర్ల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించినా, సమస్యలు పరిష్కరించకున్నా బీఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని సీఐటీయూ జిల్లా నాయకుడు ఖలీల్ హెచ్చరించారు. బుధవారం బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడి టీచర్ల సమ్మెకు మద్దతు పలికారు. అంగన్‌వాడి సెంటర్ తాళాలు పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం నసురుల్లాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మె, ధర్నాలో సీఐటీయూ నాయకుడు ఖలీల్ మాట్లాడారు. గత నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రయత్నిస్తే, స్వయంగా మంత్రే యూనియన్లతో చర్చలు జరిపారని అన్నారు. చర్చల్లో అంగీకరించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కుదించారని, ఎటువంటి షరతులు లేకుండా మినీ టీచర్‌ను మెయిన్ టీచర్‌గా గుర్తిస్తామన్న హామీని విస్మరించి, అనేక షరతులతో మినీలను, మెయిన్ టీచర్స్‌గా గుర్తిస్తామని సర్క్యులర్ విడుదల చేశారని అన్నారు. స్వయంగా మంత్రే చర్చల్లో ఇచ్చిన హామీలకు దిక్కే లేకుండా పోయిందన్నారు. వేతనాలు పెంపుదల, పర్మినెంట్, ప్రమాద బీమా, జీతంలో సగం పెన్షన్ ఇవ్వడం వంటి సమస్యలపై దాటవేత ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం చాలా దుర్మార్గమని, ఈ దాడులు ఆపకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రయత్నాలను విరమించుకోకపోతే వారందరినీ అడ్డుకుని తీరుతామని ఆయన అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడానికి ఎందుకు చేతులు రావడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలో అంగన్వాడీలు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26వేలు పెంచి రిటైర్మెంట్స్ సమయంలో బెనిఫిట్స్ ఇవ్వాలని, టీచర్స్‌కు అలాగే ఆయాలకు ఆరోగ్య హెల్త్ కార్డు అందించాలని అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తాం : మాజీ ఎమ్మెల్యే గంగారాం

పిట్లం : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలన్నింటిని పరిష్కరించి న్యాయం చేస్తామని జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు సౌదాగర్ గంగారాం హామీ ఇచ్చారు. బుధవారం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టడం ఖాయమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెనువెంటనే అంగన్వాడీ టీచర్లకు పర్మినెంట్ చేస్తూ కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండేలా చూస్తామన్నారు. తన 46 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పదిమంది ముఖ్యమంత్రులను చూసినా అనుభవం తనకు ఉందన్నారు. రాష్ట్రంలో బాధ్యత గల ముఖ్యమంత్రి ఉండాలన్నారు. కానీ కెసిఆర్ లాంటి పచ్చి అబద్ధాల కోరు ముఖ్యమంత్రులను తానెన్నడూ చూడలేదన్నారు. గతంలో 42 రెండు మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. జిల్లాకు తల్లిదండ్రి బాధ్యత రూపంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి ఐఏఎస్ కలెక్టర్ రాజ్యాంగ ప్రకారం ప్రజలకు సేవలందిస్తూ జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్లాల్సిన వారు సైతం ముఖ్యమంత్రి కాళ్ల పట్టుకుంటూ రాజ్యాంగ హీనులవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రుణమాఫీ, 500 వందల రూపాయలకే గ్యాస్ సిలెండర్, గృహలక్ష్మి కింద ఒక్కో ఇంటికి ఐదు లక్షలు చొప్పున అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంబిగే హన్మాండ్లు, మాజీ సర్పంచ్ ఎరుకల గంగారాం, మాజీ డిసిసిబి డైరెక్టర్ చింతల సాయిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ డాకూరి లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు చిప్ప శివ నాయకులు శపథంరెడ్డి, నీళ్ల బోయిన ప్రవీణ్, ఏనుగండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బుర్రేమ్ బాల్‌రాజ్, మద్దెల్ చెరువు గంగారాం పాల్గొన్నారు.

అంగన్‌వాడీల కోరికలను విస్మరించడం దారుణం..

అంగన్వాడీల కోరికలను ప్రభుత్వం విస్మరించడం దారుణమని బిజెపి జిల్లా అధ్యక్షురాలు, మాజీ శాసన సభ్యురాలు కుమారి అరుణతార అన్నారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడారు.

జుక్కల్ : అంగన్‌వాడి టీచర్ల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.

యార్డు వర్సస్ ఫోటో పెట్టండి

గాంధారి : మండల కేంద్రంలో గత మూడు రోజులుగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మెకు గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.

దోమకొండ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

అంగన్వాడీ సెంటర్ తాళం పగులగొట్టిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

వర్ని : అంగన్వాడి సెంటర్ తాళాలు పగులగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె శిబిరం నుండి ర్యాలీగా వర్ని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మంగాదేవి, అనంతలక్ష్మి, అనురాధ, లక్ష్మి, శ్రీలత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మోస్రా మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె 3వ రోజుకు చేరింది. సమ్మెలో సీఐటీయూ నాయకుడు నన్నేసాబ్, టీచర్లు కరుణాదేవి, ఎలిజబెత్ రాణి, సుమలత, సురేఖ రాణి, పుష్ప, శ్రీలత, సత్తుబాయి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : అంగన్‌వాడీల సమ్మెకు పిసిసి మైనారిటీ ప్రధాన కార్యదర్శి రఫియొద్దీన్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నల రాజు సంఘీభావం తెలియజేశారు.

బోధన్ : అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపడుతున్న సమ్మె తహశీల్దార్ కార్యాలయం వద్ద 3వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి గోవిందు సాగర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మట్టపతి గంగాధరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీ క్రీడాకారులు ఉత్తమ స్థాయిలో రాణించాలి

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలో గడికోటలో ఉమ్మడి జిల్లా అర్చరీ క్రీడాపోటీలు, ఆర్చరీ కోచ్ ప్రతాప్‌దాస్, ఆర్చరీ జిల్లా అధ్యక్షులు తీర్మాల్‌గౌడ్, ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దోమకొండలో అండర్ 14, అండర్ 17 బాలుర, బాలికల జిల్లా స్థాయి ఆర్చరీ క్రీడాకారులకు పోటీలు నిర్వహించగా క్రీడల్లో 53 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, గెలుపొందిన వారికి పతకాలు అందజేశామని, అర్చరీ క్రీడాకారులు భవిష్యత్తులో ఉత్తమ స్థాయిలో పతకాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శారదా, సర్పంచ్ అంజలి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, జిల్లా అర్చరీ సంఘం ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, నాయకులు నల్లపు శ్రీనివాస్, నాగరాజు, పున్న లక్ష్మన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

నవతెలంగాణ-రెంజల్

మండలంలో అక్రమ ఇసుక రవాణా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల అండదండలతో రాత్రి సమయాలలో జరుగుతోందని, స్థానిక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు గోపికృష్ణ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రాత్రి సమయంలో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో విచ్చలవిడిగా ఇసుక డంపులు ఉన్నాయని వాటిపై అధికారులు స్పందించి సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శివ, నారాయణ, లోలపు వడ్డెన్న బిజెపి కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణమాసంలో భాగంగా గర్భిణీ, బాలింత మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించినట్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. నెలలు నిండిన చిన్నారులకు స్థానిక సర్పంచ్ పాముల సాయిలు, సూపర్వైజర్ ప్రమీల రాణిలు రాగి జావతో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర శేఖర్, ఉపాధ్యాయులు సురేష్, అంగన్వాడి టీచర్ సరోజ, రాధా, గర్భిణీ బాలింత మహిళలు పాల్గొన్నారు.

శ్రీ చక్రేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర ఆలయంలో శ్రావణమాసంలో మాస శివరాత్రి సందర్భంగా ఆలయంలో బుధవారం అభిషేకాలు నిర్వహించారు. అలాగే శివపార్వతుల కళ్యాణాన్ని భక్తులు కృతి బోటిక్ వాణిజ్య సంస్థ యజమానులు కల్వవల్లి భాస్కర్ దంపతుల్ని వేద పండితులు గణేష్ మహారాజ్ వారి బృందంచే అంగరంగ వైభవంగా నిర్వహించారు.

పెద్దఎడ్గిలో ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పెద్దఎడ్గి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ భీంరావ్‌ను ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసినందుకు గాను గ్రామస్తుడు మాజీ విండో చైర్మెన్ సూర్యకాంత్, విఠల్ పటేల్ జుక్కల్ ఐఆర్సీఎస్ చైర్మెన్ ఉమాకాంత్ కలిసి ఉత్తమ ఉపాధ్యాయుడు భీంరావ్‌తో పాటు ఇతర ఉపాధ్యాయులకు శాలువా, మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, చంద్రకాంత్ గౌడ్, ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటర్ ప్రారంభం

నవతెలంగాణ-రాజంపేట్

పట్టణ ముదిరాజ్ సంఘం సభ్యుల కోరిక మేరకు బిజెపి కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకటరమణరెడ్డి సహకారంతో ముదిరాజ్ సంఘం వద్ద బుధవారం బోరు వేయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట్ ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కాటిపల్లి రమణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవిరెడ్డి గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు భక్కి సంధ్య ఓబీసీ మండల మోర్చా అధ్యక్షులు పందుల చిన్నస్వామి, టౌన్ బూత్ అధ్యక్షులు జూకంటి రాజిరెడ్డి, టౌన్ అధ్యక్షులు గుర్రాల రాము, కార్యకర్త నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని పాత హరిజనవాడకు వెళ్లే రహదారిపై నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఎంపీపీ గాలిరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ సర్పంచ్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా హరిజనవాడకు వెళ్లే రహదారి గుంతల మయంగా ఉండడంతో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ప్రత్యేక చొరవ తీసుకొని బిటి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ పురం రాజమౌళి, ఉప సర్పంచ్ నరేష్, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, ఎంపీటీసీలు బాబు, చంద్రకళ రాములు, సువర్ణ ప్రభాకర్, సొసైటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మల్లేశం, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు దేవర లక్ష్మి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

క్షేత్ర సహాయకులను ఆశీర్వదించి పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-రెంజల్

ఉపాధి హామీలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులకు సీఎం కేసీఆర్ ఆశీర్వదించి పర్మినెంట్ చేయాలని, క్షేత్ర సహాయకుల మండల అధ్యక్షులు మధు కోరారు. గత 17 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ఉపాధి హామీ కూలీలకు పని కల్పిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలను పెంచాలని ఆయన అన్నారు. 17 సంవత్సరాల నుంచి చాలీచాలని జీతంతో తమ కుటుంబాలను నెట్టుకు వస్తున్నామని, పిల్లల చదువులు, కుటుంబ పోషణ, నిత్యావసర సరుకుల ధరలు పెరగడం తమకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

'ఆయుష్మాన్ భవ' ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఉత్నూర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ఎంపిపి గైని అనుసూయ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.పి.పీ గైని అనుసూయ, జడ్పీటిసి కమిలి నర్సింలు చేతుల మీదుగా కేసీఆర్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, స్థానిక సర్పంచ్ సాయవ్వ, ఉపసర్పంచ్ శివపాటిల్, సింగిల్‌విండో చైర్మెన్ ప్రభాకర్‌రావు, ఎం.పి.టి.సి. చందర్‌రావు, డాక్టర్ సాయికుమార్, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ సమాజ్ లింగ దీక్ష మహోత్సవం

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలో వీరశైవ సమాజం తరపున బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర దేశాయ్ మాట్లాడుతూ... శ్రావణమాస ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16న లింగ దీక్ష మహోత్సవం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి వీరశైవ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రతి విద్యార్థి బ్లడ్ గ్రూప్‌పై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-పిట్లం

బ్లడ్ గ్రూపుపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో తనకు గానీ, తన వాళ్లకు గానీ బ్లడ్ అవసరం ఉన్నప్పుడు ముందు తన గ్రూప్ ఏంటో తనకు తెలియాలన్నారు. అందుకుగానూ మొదటి విడుతలో భాగంగా 9, 10 తరగతుల విద్యార్థులకు బ్లడ్ పరీక్ష విధానాన్ని స్వయంగా వారే నిర్వహించుకునేలా అవగాహన కల్పించామన్నారు. సుమారు ఒక వంద 50 మంది విద్యార్థులకు మూడు సొల్యూషన్ బాటిల్లు పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్‌రావు, ఉపాధ్యాయులు హన్మగౌడ్, రమేష్, వైద్య సిబ్బంది విజయ్‌కుమార్, సిద్ధి రామగౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాపూర్‌లో గొర్రెల యూనిట్ల పంపిణీ

నవతెలంగాణ-రెంజల్/రాజంపేట్

మండలంలోని కల్యాపూర్ గ్రామంలో గొల్ల, కుర్మలకు 6 యూనిట్ల గొర్రెలను మంజూరు కావడంతో స్థానిక సర్పంచ్ కాశం నిరంజని సాయిలు చేతుల మీదుగా వాటిని లబ్ధిదారులకు అందజేశారు. కళ్యాపూర్ గ్రామానికి ఆరు యూనిట్లు మంజూరయ్యాయని స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ విట్టల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లాపూర్ గ్రామ గొర్రెల మేకల అధ్యక్షులు సతీష్, లబ్ధిదారులు పోసాని, పోశెట్టి, లలిత, పెంటయ్య, నర్సుబాయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం గొల్ల, కురుమలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీపీ లింగాల స్వరూప కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని బసవన్నపల్లి గ్రామంలో బుధవారం ఆరుగురు లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీజ రమేష్‌రెడ్డి, మండల పశు వైద్య అధికారి అనిల్‌రెడ్డి, సిబ్బంది సత్య లింగం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణానికి చెందిన కమ్మరి హన్మండ్లు, కమ్మరి విఠల్ ఇటీవల రేకుల షెడ్డు వేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి కమ్మరి హన్మండ్లుకు కాలు విరిగింది. వారికి బుధవారం కమ్మరి, వడ్రంగి కులాల సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు వడ్ల సతీష్ చారి వారిద్దరికీ రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తీర్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ధర్మారావుపేట్, తిర్మన్‌పల్లి రెండు గ్రామాల్లో రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల గంగారెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సంజీవరెడ్డి నాగరాజు, రవీందర్ రెడ్డి, తిర్మన్‌పల్లి శ్రీనివాస్ రెడ్డి, రమేష్‌రెడ్డి, ఆశోక్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్‌పాయిజన్ ఘటనలు పునరావృతం కావొద్దు

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- భీంగల్ కస్తూర్బాగాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ
- విద్యార్థుల అస్వస్థతకు గల కారణాలపై ఆరా
- పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశం

నవతెలంగాణ-భీంగల్



ఘటనపై ఆరాతీసుకున్న మంత్రి

ఫుడ్‌పాయిజన్ ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హెచ్చరించారు. కలుషిత ఆహారంతో విద్యార్థినులు అస్వస్థతకు గురైన భీంగల్ కస్తూర్బాగాంధీ పాఠశాలను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలు, వంటగది, స్టోర్‌రూమ్, బాత్రూంలను, తరగతి గదులను తిరిగి మంత్రి పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్వో ప్లాంటు ద్వారా సురక్షిత మంచి నీళ్లు వస్తున్నాయా అని మంత్రి వారిని అడగ్గా వస్తున్నాయని బదులిచ్చారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తానని, మీరు బాగా చదువుకోవాలని విద్యార్థినులకు మంత్రి భరోసా కల్పించారు. ఫుడ్ పాయిజన్ కావడానికి గల కారణాలపై అధికారులను ఆరాతీశారు. కూరగాయలు, పప్పులు, బియ్యం శుభ్రంగా ఉంచాలని మన ఇంట్లో పిల్లలను ఎలాగైతే శ్రద్ధగా చూసుకుంటామో ఇక్కడ ఉన్న పిల్లలను కూడా మీ పిల్లలుగా భావించి అంతే జాగ్రత్తగా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యార్థినులకు ప్రభుత్వ మెనూ ప్రకారం శుభ్రమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. తాను మళ్ళీ ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీ చేస్తానని ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం, వసతి లేకుంటే ఎవ్వరైనా సరే ఉపేక్షించేది లేదని కస్తూర్బా గాంధీ పాఠశాలల జిల్లా అధికారిని వనితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వంట గది, స్టోర్ రూమ్, బాత్రూమ్స్ పరిశుభ్రంగా ఉండటానికి చేయవలసిన చిన్నచిన్న పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశించి, అక్కడి నుండే జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్‌తో ఫోన్‌లో మాట్లాడి మంత్రి పలు సూచనలు చేశారు. కేసిఆర్ ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్య వసతి, పౌష్టిక ఆహారం అందిస్తోందని, విద్యార్థినిల విద్యా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి వేముల తేల్చి చెప్పారు. మంత్రి వెంట ఆర్మూర్ ఆర్డీవో వినోద్ కుమార్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంఈఓ స్వామి, డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, బీఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.

బిచ్కుంద భూమి ఫౌండేషన్‌కు ఆయుష్మాన్ భవ అవార్డు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని భూమి స్వచ్ఛంద సేవ సభ్యుల ద్వారా టీబీ వ్యాధిగ్రస్తులకు విశేష సేవలతో పాటు పౌష్టిక ఆహారం అందించినందుకు గాను ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్, మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫ్ ఇండియా ద్వారా కామారెడ్డి జిల్లా కేంద్రంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ లక్ష్మణ్‌సింగ్ చేతుల మీదుగా భూమి ఫౌండేషన్ సభ్యులకు ఆయుష్మాన్ భవ ప్రశంసాపత్రం అందజేశారు. భూమి ఫౌండేషన్ సభ్యులు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధిక, ప్రోగ్రాం ఆఫీసర్ శిరీష, డిస్టిక్ హాస్పిటల్స్ సూపర్డెంట్ విజయలక్ష్మి, డిస్టిక్ పబ్లిక్ ప్రైవేట్ సమన్వయకర్త శోభారాణి, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బసవరాజ్, సభ్యులు ఉన్నారు.

ఫ్రెషర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-సదాశివనగర్



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల యందు ప్రిన్సిపల్ డా. వి. రాధిక అధ్యక్షతన ఫ్రెషర్స్ డే సెలెబ్రేషన్స్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు వివిధ రకాల సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. 2023వ సంవత్సరానికి గాను మిస్ ఫ్రెషర్‌గా అశ్విని ఎన్నుకోబడింది. కళాశాల ప్రిన్సిపల్ డా.వి.రాధిక, అకాడమిక్ కోఆర్డినేటర్ కే వనజ, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ ఆర్.ఉదయిని, చంద్రిక విద్యార్థినీని కిరీటం బహుమతితో సత్కరించారు. విద్యార్థులందరు ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులందరు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన కోఆర్డినేటర్‌గా డిసిసి ఉపాధ్యక్షుడు

నవతెలంగాణ-భిక్కనూర్

రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన జాతీయ కోఆర్డినేటర్‌గా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మండలంలోని రామేశ్వర్ పల్లి ఎంపీటీసీ సభ్యుడు మద్ది చంద్రకాంత్ రెడ్డిని నియమించారు. తెలంగాణ రాష్ట్రం నుండి 17 మందిని నియమించినవారిలో చంద్రకాంత్ రెడ్డి సైతం అందులో ఒకరు. అలాగే ఈనెల 17వ తేదీ ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి బహిరంగ సభ సిద్దిపేట జిల్లా నిర్వాహక బాధ్యతలను అప్పగించారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన కోఆర్డినేటర్‌గా నియమితులైన మద్ది చంద్రకాంత్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు.

బోధన్ గ్రంథాలయం సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ గ్రంథాలయం సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ బోధన్ మండల కమిటీ ఆధ్వర్యంలో లైబ్రేరియన్ గంగాధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ.. బోధన్ శాఖ గ్రంథాలయంలో ప్రిపేర్ కావడానికి వస్తున్నటువంటి విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా సమయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు గ్రంథాలయాన్ని నడిపించాలని దాంతో పాటు, నిరుద్యోగులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు తెప్పించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సెలవు దినాల్లో కూడా లైబ్రరీ ఓపెన్ ఉంచాలి కోరారు. గ్రంథాలయం విద్యార్థులు నవీద్, మహెజిన్, శామ్, ప్రసాద్, మహేష్, ప్రియలత పాల్గొన్నారు.

ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన హజ్మత్ బేగ్ మొబైల్ గత కొన్ని రోజుల కిందట పోగొట్టుకోవడంతో సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోగా దానిని ట్రేస్ చేసి మొబైల్‌ను పట్టుకుని పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. తాను పోగొట్టుకున్న మొబైల్ తిరిగి రావడంతో పోలీసులకు ఆయన అభినందించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం : టీడీపీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని నిజామాబాద్ పార్లమెంటు అధ్యక్షులు దేగాం యదాగౌడ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎటువంటి అవినీతి రుజువు చేయకుండా జైలో పెట్టడం అప్రజాస్వామికం అని అన్నారు. చివరికి న్యాయ వ్యవస్థను లొంగ తీసుకొని ఈ విధంగా చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఈనెల 14న మాక్లూర్, 15న ధర్మారం, 16న నందిపెట్, 17న బోర్గం పాంగ్రాలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ రెంజర్ల సురేష్, రాష్ట్ర అనుబంధ సంఘ నాయకులు కోయెడి నర్సింలు, పార్లమెంటు అనుబంధ సంఘ అధ్యక్షులు బొబ్బ నరసింహ, షేక్ ఫెరోస్, అర్బన్ సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, నాగేశ్వరరావు, చల్ల సత్యనారాయణ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పండ్ల తోటల పెంపకం

నవతెలంగాణ-డిచ్ పల్లి

సబ్సిడీ పై పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సబ్సిడీ సంకల్పించిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ టీవీఎస్ గోపి బాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు అన్నారు. బుదవారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గోపి బాబు మాట్లాడుతూ ఉపాధి హామీ ఉద్యాన శాఖ సమన్వయంతో పండ్ల తోటలు పెంచుకోవడానికి ఆసక్తి గల రైతులను గుర్తించి సబ్సిడీ లను వివరించాలని సూచించారు. మండలనికి 65 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచేలా టార్గెట్ ఇచ్చారని పేర్కొన్నారు. ఎస్సీ ,ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీ ఉండగా, బిసి ఇతరులకు 90శాతం పై సబ్సిడీ తో డ్రిప్ పరికరాలు అందజేస్తారన్నారు. గ్రామాల్లో సమావేశం నిర్వహించి పండ్ల తోటల పెంచడానికి ఆసక్తిగల రైతులను గుర్తించాలన్నారు. సమావేశంలో ఎపిఓ సుధాకర్ రెడ్డి, ఏఈఓ లు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఓటరుగా ఉండడమే కాదని, ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ రాజేందర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజేందర్ మాట్లాడుతూ..తల్లిదండ్రులకు ఓటు విలువ గురించి వివరించి ఓటు హక్కును వినియోగించుకోనే విధంగా చూడాలన్నారు. 18ఏళ్ళు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణల కోసం ఏం చేయాలనే విషయాలపై బిఎల్ఓ లకు అడిగి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ టీవీఎస్ గోపి బాబు,మండల రెవెన్యూ అధికారి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ చంద్ర విఠల్, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మేకల దొంగలను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ గ్రామంలో రెండు మేకలను దొంగలించిన ముగ్గురు దొంగలను అరెస్టు చేయాలని షేక్ షబ్బీర్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాలేశ్వర్ గ్రామానికి చెందిన షేక్ షబ్బీర్ మేకల మందను మేపి రోజులాగే మంగళవారం కొట్టంలో కట్టేశాడు. ఉదయం చూసేసరికి కొట్టం జాలీలు పడి ఉండడంతో గమనించగా రెండు మేకలు కనిపించలేదన్నారు. గ్రామంలోని సీసీ కెమెరాలు గమనించగా రాత్రివేళ ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించి నట్లు కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే దొంగలను పట్టుకోవాలని కోరారు.

అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

భీమ్‌గల్ మండలంలోని కేజీబీవీ హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను ఏబిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్ నాయక్ మాట్లాడుతూ... కలుషిత ఆహారం తిని 80 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారని, అధికారుల నిర్లక్ష్యం వలనే ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయన్నాయి. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంవల్ల నాణ్యతలేని సరుకులు ఉపయోగించి శుభ్రమైన భోజనాన్ని పెట్టకపోవడం వలన ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఇలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబిఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్‌రావ్ చౌహాన్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బాబూలాల్, ఎల్ఎస్ఓ జిల్లా కార్యదర్శి యాదవ్ సాయి కృష్ణ, ఏబిఎస్ఎస్ జిల్లా కోశాధికారి రమేష్ రాథోడ్, శీను నాయక్ పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదం ఉంటే మరెన్నో అభివృద్ధి పనులు చేస్తా : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్

ప్రజలు ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో తనను మళ్ళీ గెలిపిస్తే రూరల్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే టి ఎస్ ఆర్ టి సి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు బుధవారం సిరికొండ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం ప్రారంభించారు. అనంతరం మూడోసారి ఎన్నికల బరిలో తన పేరు ప్రకటించడంతో ఆయనను కలవడానికి వెళ్లిన రావుట్ల గ్రామవాసి రెడ్డి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురై మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు రాష్ట్ర టైక్వాండో ఉపాధ్యక్షులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ స్థానిక సర్పంచ్ గాండ్ల రమ్య సత్యానంద్ ఎంపీపీ సంగీత రాజేందర్ జడ్పిటిసి మాన్సింగ్ నాయక్ ఎంపీటీసీ సతీష్ పటేల్ సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నార బోయిన శ్రీనివాస్ సొసైటీ చైర్మన్ మైలారం గంగారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

చేపల మార్కెట్ షెడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన

- నేడే మంత్రి శ్రీనివాస్ యాదవ్ తో శంకుస్థాపన
- ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పక్కన 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న చేపల మార్కెట్ షెడ్డు నిర్మాణంకోసం స్థలాన్ని బుధవారం రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ గురువారం రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తో కలిసి చేపల మార్కెట్ షెడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన భూమి పూజ చేయనున్నారని తెలిపారు. తహసిల్దార్ రాజేందర్, మండల రెవెన్యూ అధికారి శ్రీకాంత్‌కు స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులకు పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. అయన వెంట సీనియర్ నాయకులు లక్ష్మీ నర్సయ్య, శక్కెర కొండ కృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి బాల గంగాధర్, సర్పంచులు మోహన్ రెడ్డి, నడ్పన్న, మోహమ్మద్ యూసఫ్,షేక్ అమీర్, షేక్ శాదుల్లా, నాయకులు పాల్గొన్నారు.

నృత్యంలో ప్రతిభ చాటిన వెల్గటూర్ విద్యార్థులు



ప్రతిభచాటిన లిటిల్‌ఫ్లవర్ విద్యార్థులు

నవతెలంగాణ-మెండోర

డిస్ట్రిక్ట్ డ్యాన్స్ అసోసియేషన్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ రాజీవ్ గాంధీ ఆడిటోరియంలోనిర్వహించిన నృత్యోత్సవ్ – 2023లో వెల్గటూర్ లిటిల్ ఫ్లవర్ గ్రామర్ హై స్కూల్ పాఠశాల చిన్నారులు (యుకెజి బాలలు) ప్రతిభ చాటి సబ్ జూనియర్ లో మొదటి బహుమతి సాధించారు. నిజామాబాద్ ఎసిపి కిరణ్ కుమార్ చిన్నారులకు విజేత సర్టిఫికెట్లు అందించి చిన్నారులను అభినందించారు. ఇంత చిన్న వయసులో అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రతిభ చాటడం గర్వంగా ఉందని అన్నారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడెలా అభివృద్ధి చెందాలనిసూచించారు. ఈ సంధ్భంగా పాఠశాల కరస్పాండెంట్ అజ్మత్ చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో కాంగ్రెస్‌కు పునర్ వైభవం ఖాయం

- నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు సిరుగప్ప ఎమ్మెల్యే (కర్ణాటక)బి.ఎం నాగరాజు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌లో కాంగ్రెస్‌కు పునర్ వైభవం ఖాయమని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు సిరుగప్ప ఎమ్మెల్యే కర్ణాటక బి ఎం నాగరాజు అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు అధ్యక్షతన జరిగిన నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహేర్ బీన్ హందాన్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బీఎం నాగరాజ్ మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్‌లోని కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేసి అర్బన్‌లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాలని అన్నారు. కలిసికట్టుగా పనిచేసి నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. అధిష్టానం అన్ని కోణాల్లో ఆలోచించి సర్వేల ఆధారంగా బలమైన అభ్యర్థిని నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి కేటాయిస్తారని అప్పటివరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ కూడా కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. టికెట్ రానివారు అధిష్టానం టికెట్ ఇచ్చిన వారికి పూర్తి మద్దతు తెలిపి నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని అన్నారు. పార్టీ విజయం కోసం కృషి చేసే ప్రతి నాయకుడికి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తుందని ఆయన అన్నారు. డివిజన్ స్థాయి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన తీరును ప్రజలకు వివరిస్తూ గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పథకాలు అమలు చేసిందో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తామో డిక్లరేషన్ ప్రతులను ప్రజలు అందించి ప్రతి ఒక్క ఓటరుకు కాంగ్రెస్ పార్టీ యొక్క ఆవశ్యకత గురించి వివరించాలని ఆయన కోరారు. అలాగే ఈ నెల 17వ తేదీన తుక్కుగూడలోని సోనియాగాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న కాంగ్రెస్ విజయభేరి సభకు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో నుండి భారీ స్థాయిలో జన సమీకరణ చేయాలని ఆయన నాయకులను కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ధర్మపురి సంజయ్, నరాల రత్నాకర్, భక్తవత్సలం, వెంకటేష్, రామర్తి గోపి, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరవున కార్పొరేటర్లుగా పోటీ చేసిన అభ్యర్థులు, పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

17 నుండి సేవా పక్వాడ్ కార్యక్రమం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో బుధవారం ప్రజలకు వీడియో ఆన్లైన్లో చూపించినట్లు తెలిపారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమం కింద ఆయుష్మాన్ ఇంటింటికి అనే కార్యక్రమం ఉంటుందని, ప్రతి వారం ఆరోగ్యమేళ కార్యక్రమం లో ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ 73వ జన్మదిన దినోత్సవం ను పురస్కరించుకొని సేవా పక్వాడ్ అనే కార్యక్రమం ఈ నెల 17 న ప్రారంభమవుతుందని, ఆ రోజున ఆర్గాన్ డొనేషన్, బ్లడ్ డొనేషన్ క్యాంపులు చేయాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లేయ ,ఆరోగ్య కార్యకర్త మమత, ఆశా కార్యకర్తలు సుమలత, అనూష ,సుభద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య డ్రైవర్ల సమ్మె విజయవంతం

- కమిషనర్ హామీతో సమ్మె విరమణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని రెండురోజులు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు సీఐటియూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసి, బీఎల్‌టీయూ కార్మిక సంఘాలు మద్దతుగా నిలిచాయి. కార్మిక సంఘాలు డ్రైవర్లతో మున్సిపల్ కమిషనర్ జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సుధాకర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య తదితరులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పెంచిన వెయ్యి రూపాయలను చెల్లించడానికి సిడిఎంఏ అనుమతి కోరుతూ కమిషనర్ లేఖను రాస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. వాహనాల మరమ్మత్తుకోసం మెకానిక్ షెడ్డు నిర్మాణానికి వర్క్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారని చెప్పారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇస్తామన్నారని, ఒకే పెట్రోల్ బంకులో వాహనాల్లో డీజిల్ పోయడానికి ఆలస్యం అవుతున్నందున మరో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారని తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల డ్రైవర్ల పిఎఫ్ ఈఎస్ఐ సమస్యలు తలెత్తుతున్నందున పరిష్కరిస్తామని చెప్పారని అన్నారు. డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామ న్నారు. కార్యక్రమంలో డ్రైవర్ సీనియర్ నాయకులు భూపతి, ఏక్ నాథ్, లక్ష్మణ్, సంతోష్ గౌడ్, మారుతి, నవీన్, వినోద్, రవి కిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేడు జిల్లాకు మంత్రి తలసాని శ్రీనివాస్ రాక

నవతెలంగాణ-నిజామాబాద్

రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9.45 గంటలకు డిచ్‌పల్లి మండలంలోని నడిపల్లి చేరుకోనున్న మంత్రి తలసాని, స్థానికంగా ఏర్పాటు చేస్తున్న ఫిష్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలోనూ ఫిష్ మార్కెట్ నిర్మాణానికి భూమి పూజ అనంతరం మోపాల్ మండలం న్యాల్కల్ గ్రామంలోని మాసాని చెరువులో చేప విత్తనాలు విడుదల చేసి, మత్స్యకారులతో భేటీ కానున్నారు.

అక్రమంగా వేసిన బోరు బావిని సీజ్ చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఇరిగేషన్ కెనాల్ పరిధిలో అక్రమంగా వేసిన బోరు బావిని సీజ్ చేయాలని బుధవారం అర్సపల్లి వాసులు బొబ్బిలి రమణ, రమేష్, రామకృష్ణ ఇరిగేషన్ ఈఈకి వినతిపత్రం అందజేశారు. ఇరిగేషన్ కెనాల్ పరిధిలో అక్రమంగా బోరు వేసి వాడుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఈ ఈని కోరారు.

విద్యార్థుల ప్రయోజన భూమిని వ్యక్తులు సొంతం చేసుకోవడమా?

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉన్న భూమిని వ్యక్తులు సొంతం చేసుకోవడం సరైంది కాదని, వెంటనే భూముల పైన విచారణ జరిపి కబ్జా చేసినటువంటి వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు పివైఎల్ డిమాండ్ చేశారు. చిటిమిల్ల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కళాశాల భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు బండమీద నర్సయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ, పీవైఎల్ బృందం కబ్జా గురైన ఆర్యవైశ్య జూనియర్ కళాశాల భూములను బొర్గం(పి) లో పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు.

ఆర్యవైశ్య జూనియర్ కళాశాల కోసం ఆర్య వైశ్యులు చందాలు జమచేసి 1992లో బొర్గం ,పాంగ్రా శివారులో 4 ఎకరాల 22 గుంటల స్థలాన్ని కొన్నారని, 1994 లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి జూనియర్ కళాశాలను శంకుస్థాపన చేసారని , అది పిల్లర్ల వరకు నిర్మాణం అయిందని తెలిపారు. కొందరు వ్యక్తులు భూములను రెవెన్యూ రికార్డులలో మార్పులు చేసుకొని అమ్మి వేయడం జరిగిందని ఆరోపించారు. భూములపై విచారణ జరిపి కబ్జా చేసినవారిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పివైఎల్ నాయకులు తంకడి భాస్కర్ , పిడిఎస్‌యూ నాయకులు పవన్, రవీందర్, శివసాయి, సాయి కృష్ణ, విజయ్,పాల్గొన్నారు.

20, 27 తేదీల్లో సదరం శిబిరం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఈనెల 20, 27 తేదీల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో సదరం శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ముబారక్ నగర్ కార్పొరేటర్ అనిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున గ్రామంలో ఎవరైనా వికలాంగులు ఉన్నట్లయితే వారు మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని

13 సెల్‌ఫోన్లు పట్టివేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు మొత్తం 13 సెల్ఫోన్లను ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ విజయ్ బాబు సిబ్బంది ఆధ్వర్యంలో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశారు. బుధవారం బాధితులను పోలీస్ స్టేషన్కు పిలిపించి ఎస్‌హెచ్‌వో సెల్‌ఫోన్లు అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా చేదించిన కానిస్టేబుళ్లను, సిబ్బందిని నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

పాలన సౌలభ్యంకోసం అదనపు కార్యాలయం ఏర్పాటు

- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-ధర్పల్లి

రాష్ట్రంలో పాలన సౌలభ్యం, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటే అభివృద్ధి చెందే అవకాశం ఉందని గ్రహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కేంద్రంలో నూతనంగా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగ ఉపకార్యనిర్వాహక కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయ సమీపంలో 10 లక్షలతో అదనపు గదులు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అధికారులు అందుబాటులో ఉండి పనులు త్వరితగతిన పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి, డీఈ మనోహర్, ఏఈ అహేమద్ హుస్సేన్, ఎంపిడిఓ లక్ష్మణ్,తహసీల్దార్ మాలతీ, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి,మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్. సర్పంచులు, సొసైటీ చేర్మెన్ మల్లికార్జున్ పాల్గొన్నారు.



పంచాయతీరాజ్ ఉపకార్యనిర్వాహక కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

ముచ్కూర్‌లో బస్తీ దవాఖాన ప్రారంభం

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని ముచ్కూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన బస్తీ దవాఖానను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ షబిరుద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వసంత్ కుమార్, సూపర్ వైజర్ లక్ష్మీ, ఏఎన్ఎం ప్రసన్న లక్ష్మీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

15న ఉద్యోగ మేళా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 15 జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలోని ఉద్యోగ మేళ ఉంటుందని జిల్లా ఉపాధి కల్పనా అధికారి సిరిమల్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లా, ఇతర జిల్లాలో ప్రముఖ ఎంఎన్‌సీ బ్యాంక్ కంపెనీలో రిలేషన్‌షిప్ మేనేజర్ పోస్టులు ఉన్నాయని, విద్యార్హత డిగ్రీ అని, 18 నుండి 26సంవత్సరాల లోబడి ఉండాలని తెలిపారు. జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయ, శివాజీ నగర్, నిజామాబాద్‌లో సంప్రదించాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 6305743423, 9959456793 నెంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

ఇంటింటికి మొక్కల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణములోని రంగాచారి నగర్, సంతోష్ నగర్ లలో కౌన్సిలర్ సంగీత ఖాందేష్ పర్యవేక్షణలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ మరియు బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షురాలు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబెర్ సంగీతా ఖాందేష్ మాట్లాడుతూ మున్సిపల్ నుంచి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ఇంటి సమీపములో మున్సిపల్ వారు నాటిన మొక్కలకు నీళ్ల పోయాలని కోరారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఖాందేష్ సత్యం, ప్రశాంత్, బాబర్, వినోద్, ఆర్ పి మమత, సమాఖ్య అధ్యక్షురాలు గోదావరి, మున్సిపల్ సిబ్బంది శంకర్, పోశన్న, తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-ముప్కాల్

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో దామోదర్ తెలిపారు. మండలంలోని జీపీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులతో బుధవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ.. పండ్ల తోటలు పెంచడానికి ఆసక్తి ఉన్న రైతులు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డ్రిప్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు రోహిత్, రాజ్ కుమార్, సెక్రటరీలు విజయ్ కుమార్, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, శంకర్ పాల్గొన్నారు.

కొడుకును హతమార్చిన తల్లికి జీవిత ఖైదు

నవతెలంగాణ-ఏర్గట్ల

గత మూడు సంవత్సరాల క్రితం తొర్తికి చెందిన నవ్య తన వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడనే కోపంతో నాలుగేళ్ళ తన కుమారుడిని గొంతు నలుమి చంపడంతో బుధవారం జిల్లా కోర్టు జడ్జి కుంచాల సునీత నవ్యకు యావజ్జీవ కారాగార శిక్ష(జీవిత ఖైదు)తో పాటు 2 వేల రూపాయల జరిమాన విధించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన కోర్టు కానిస్టేబుల్ ప్రవీణ్‌ను పోలీస్ అధికారులు అభినందించారు.

20న వాహనాల వేలం

నవతెలంగాణ-కంఠేశ్వర్

రెండవసారి 226 వాహనాలకు ఈనెల 20 బహిరంగ వేలం వేయనున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు లైన్, ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ నందు వేలం ఉంటుందని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనేవారు ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డులు, ఇతర పత్రాలు వారి వెంట తీసుకొని రావాలని తెలిపారు. వివరాల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీపాల్ 8712659702 నెంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

సోయా పంట నష్టాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఆర్మూర్

మండలంలోని ఉప్లూర్, హాస కొత్తూర్, చౌట్ పల్లి గ్రామాల్లో వర్షాల వల్ల నష్టం వాటిల్లిన సోయా పంటను బుధవారం శాస్త్రవేత్తల బృందం సభ్యులు సందర్శించి పరిశీలించారు. వ్యవసాయ పరిశోధన ప్రధాన స్థానం ప్రధాన శాస్త్రవేత్త బాలాజీ నాయక్, రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అంజయ్య, భీంగల్ ఏడిఏ మల్లయ్య నష్టం జరిగిన సోయా పంటను క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి సందర్శించారు. అధిక వర్షం వల్ల తెగుళ్ల సోకి పంట నష్టం వాటిల్లిందని, ఎంత నష్టం జరిగిందనే నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విజయ్ కుమార్ దినేష్, మండల వ్యవసాయ అధికారిని లావణ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రమేష్, రవి, సాయిరాం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పిప్రిలో

ఆర్మూర్ :మండలంలోని పిప్రీ గ్రామంలో బుధవారం రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల బృందం సోయాబీన్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. పంటల్లో తెల్ల దోమ, పొగాకు లద్దె పురుగు ఉధృతిని గమనించామన్నారు. నివారణకు వాడాల్సి ముందులగురించి వివరించారు. కార్యక్రమంలో రుద్రూర్ కోఆర్డినేటర్ అంజనేయులు, విజయ్ కుమార్, దినేష్, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి హరికృష్ణ, గ్రామ ఉప సర్పంచ్ ఆశాపురం దేవి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



పిప్రిలో పంటలు పరిశీలిస్తున్న అధికారులు

గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-ముప్కాల్

గణేష్ మండపాలకు విద్యుత్ అనుమతి తీసుకోవాలని ముప్కాల్ విద్యుత్ అధికారి ఏఈ రవి కుమార్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గణేష్ మండపాల వద్ద ఉన్న విద్యుత్ పోల్స్ ఎల్టీ లైన్ నుంచి నేరుగా కాకుండా, వాడుకునే విద్యుత్ లోడ్ ఆధారంగా డబ్బులు చెల్లించి అనుమతి పొందాలని అన్నారు. సమాచారం కోసం విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.